# తెలుగు భాషా దినోత్సవ కార్యశాల

## Date : 26th August 2025

ది. 26.08.2025 నాడు తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు తెలుగుకథా రచన కార్యశాలను డిస్కషన్ రూమ్(218) నందు ఉదయం 10:15 నుండి నిర్వహించడం జరిగింది. ఈ కార్యశాలకు ముఖ్యఅతిథిగా ఆచార్య వాడ్రేవు సుందర్ రావు గారు నంది అవార్డుల గ్రహీత, మాజీ ప్రిన్సిపాల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తణుకు వారు హాజరు కావడం జరిగింది. వారు విద్యార్థులను ఉద్దేశించి తెలుగు భాష ఔన్నత్యము, ప్రాముఖ్యతను మరియు తెలుగు కథా రచనా మెలుకువలు,కథా రచన వస్తువును ఎలా ఎంచుకోవాలి, పాత్ర చిత్రాన ఏ విధంగా చేయాలి, ఎత్తుగడ ఎలా ఉండాలి, శీర్షికలు ఎలా నిర్ధారించుకోవాలి, మలుపులు ఎలా ఉండాలి, ముగింపు ఎలా ఉండాలి,కథ అంటే మన చుట్టూ ఉన్న ప్రపంచంలోని విషయాన్ని చెప్పేదే కథ, అల్పాక్షరాలతో అనల్పమైన విషయాన్ని చెప్పటం కథ,"నాన్న చెప్పిన కథలు",కథను ఎవరైనా వారి ఇష్టం వచ్చిన విధంగా రాయవచ్చు, ఇలాగే రాయాలని నియమం లేదు, అందులోఒక కథ  "కనకదుర్గమ్మ",కథ చెప్పేవాడు ఎప్పుడు కూడా పూర్తిగా అన్ని విషయాలు ఒకేసారి చెప్పకూడదు, అమ్మను మంచి కథ వస్తువు కథ రాయవచ్చు,కథకన్నా చిన్నది గల్పిక,కథను వాడుకో భాషలో కూడా చక్కగా రాయవచ్చు,ఇష్టపడిన వ్యక్తులపై కూడా కథ రాయవచ్చు, ఆటోవాడు పైన కూడా ఒక మంచి కథ రాశాను,చిన్న చిన్న విషయాల పైన కూడా మంచి కథలు రాయవచ్చు, మీకున్న ఆకలి పైన ఒక కథ రాయవచ్చు, బలవంతంగా కథరాయకూడదు మనస్సు చెప్పిన విధంగా కథ రాయాలి


మొదలగు విషయాలను కూలంకుషంగా విద్యార్థులకు చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ గారు డాక్టర్ జి కృష్ణవేణి గారు తెలుగు భాష ఆవశ్యకతని,అవసరాన్ని గురించి వివరించడం జరిగింది. ఈ కార్యశాలకి డాక్టర్ జేవీ చలపతి రావు గారు వ్యాఖ్యాతిగా వ్యవహరించారు, డాక్టర్ నాగరాజు గారు, డాక్టర్ వి పవన్ కుమార్ రెడ్డి గారు మరియు విద్యార్థులు 52 మంది విద్యార్థులు హాజరు కావడం జరిగింది. ముఖ్యఅతిథిని ఏవో గారి ఛాంబర్ నందు డాక్టర్ వి. నారాయణ రావు గారు, డాక్టర్ జి .కృష్ణవేణి గారు ,డాక్టర్ కే రామకృష్ణ గారు మరియు తెలుగు విభాగం అధ్యాపకులు. సత్కరించడం జరిగింది. తదనంతరం విరామం తర్వాత విద్యార్థులకు కథ రచనా పోటీలను నిర్వహించడం జరిగింది. దానిలో 32 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో మొదటి బహుమతి ద్వితీయ బహుమతి తృతీయ బహుమతులను ఎంపిక చేయవలసి ఉన్నది.



ISO 9001-2015 CERTIFIED
NAAC 'A++' GRADE CYCLE 4
కాకరపర్తి భావనారాయణ కళాశాల
కొత్తపేట, విజయవాడ- 520 001
స్వయంప్రతిపత్తి
SKPVV INSTITUTIONS
గిడుగు రామ్మూర్తి పంతులు గారి జయంతి సందర్భంగా
తెలుగు భాషా దినోత్సవము
పురస్కరించుకొని
కథారచన - కార్యశాల
విద్యార్థులకు కథారచన పోటీలు
ముఖ్య వక్త
డా॥ వాడ్రేవు సుందర్రావు గారు
నంది అవార్డు గ్రహీత, నాటక కర్త,
విశ్రాంత ప్రాచార్యులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తణుకు
సభాధ్యక్షులు
డా॥ జి.కృష్ణవేణి గారు
ప్రాచార్యులు, కాకరపర్తి భావనారాయణ కళాశాల
తేది. 26-8-2025
మంగళవారం,
ఉ.10:30 గం॥లకు
వేదిక
రూమ్ నెం. 218
నిర్వహణ
తెలుగు విభాగము


ISO 9001-2015 CERTIFIED
NAAC 'A++' GRADE CYCLE 4
కాకరపర్తి భావనారాయణ కళాశాల
ఎస్.కె.పి.వి.వి. హిందూ హైస్కూల్స్ కమిటీ వారి సౌజన్యంతో
స్వయంప్రతిపత్తి
కొత్తపేట, విజయవాడ- 520 001
SKPVV INSTITUTIONS
ఆహ్వానం
గిడుగు రామ్మూర్తి పంతులు గారి జయంతి సందర్భంగా
తెలుగు భాషా దినోత్సవము
పురస్కరించుకొని
తేది. 26-8-2025
మంగళవారం,
ఉ.10:30 గం॥లకు
వేదిక
రూమ్ నెం. 218
ముఖ్య అతిథి
డా॥ వాడ్రేవు సుందర్రావు గారు
నంది అవార్డు గ్రహీత, నాటక కర్త,
విశ్రాంత ప్రాచార్యులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తణుకు
సభాధ్యక్షులు
డా॥ జి.కృష్ణవేణి గారు
ప్రాచార్యులు, కాకరపర్తి భావనారాయణ కళాశాల
నిర్వహణ: తెలుగు విభాగము

# PHOTOS









ఆంధ్రప్రభ

# సమాజమే కథా రచనకు ఆలంబన

- ప్రముఖ రచయిత వాడ్రేవు సుందర్రావు



**భవానిపురం,ఆగస్టు 26(ఆంధ్రప్రభ) :** సమాజంలో జరిగే సంఘటనలు, కుటుంబ నేపథ్యాలు, అనుభవాలు కథారచనకు ఆలంబనగా నిలుస్తాయని నంది పురస్కార గ్రహీత, ప్రముఖ రచయిత వాడ్రేవు సుందర్రావు అన్నారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కెబిఎస్ కళాశాలతెలుగు విభాగం ఆధ్వర్యంలో 'కథా రచన' అనే అంశంపై కార్యశాల నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుందర్రావు మాట్లాడుతూ చిన్న కథ కూడా మనసుల్ని కదిలించగల శక్తి కలిగి ఉంటుందన్నారు. కథ రాయడం అంటే కేవలం పదాలను అమర్చడం కాదని, భావాలను జీవంగా మలచడమే కథారచనలో కీలకమన్నారు. కథలో పాత్రలు మాట్లాడాలి, సంఘటనలు కదలాలి, పాఠకుడు ఆ కథలో తాను మమేకమైపోవాలన్నారు. కథలో స్పష్టమైన ఆరంభం, సంఘర్షణ, పరిష్కారం, ఆకర్షణీయమైన ముగింపు ఉండాలని, భాష సరళంగా, సహజంగా, పాఠకుని హృదయాన్ని తాకేలా ఉండాలని విద్యార్థులకు సూచించారు. కథ కేవలం వినోదం కోసం కాకుండా, ఒక ఆలోచన, విలువల్ని మనసుకు చేరవేయడానికి ఉపయోగపడాలన్నారు. వివిధ నేపథ్యాలు తీసుకుని కథ ఎలా రాయాలో విద్యార్థులకు ఉదాహరణ పూర్వకంగా వివరించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు వివరణాత్మక సమాధానాలు చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ క్రమం తప్పకుండా చదవడం, రాయడం, చర్చించడం ద్వారా మీరు మంచి కథాకారులుగా అభివృద్ధి చెందవచ్చని విద్యార్థులకు సూచించారు. హిందూ హైస్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ చిన్న సంఘటనైనా సృజనాత్మకంగా వర్ణిస్తే అది గొప్ప కథగా నిలుస్తుందని, ఊహాశక్తి, అనుభవాలు, భావోద్వేగాలు కథా రచనలో ఉత్తమమైన సాధనాలుగా నిలుస్తాయని చెప్పారు. అనంతరం తెలుగులో కథారచన అంశంపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. తెలుగు శాఖాధిపతి డాక్టర్ జి.నాగరాజు కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యాపకులు డాక్టర్ జె.వి.చలపతిరావు, డాక్టర్ వి.పవన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

27/08/2025 | Vijayawada | Page : 6
Source : https://epaper.prabhanews.com

ఈనాడు
epaper.eenadu.net

# కథా రచనకు సమాజమే ఆలంబన



సుందర్రావు నుంచి సందేహాన్ని నివృత్తి చేసుకుంటున్న విద్యార్థిని

**చిట్టినగర్, న్యూస్‌టుడే :** సమాజంలో జరిగే ఘటనలు, కుటుంబ నేపథ్యం, అనుభవాలు కథారచనకు ఆలంబనగా నిలుస్తాయని ప్రముఖ రచయిత వాడ్రేపు సుందర్రావు అన్నారు. కొత్తపేట కేబీఎస్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకుని కథారచన అనే అంశంపై కార్యశాల మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపాటి కథకు కూడా మనసులను కదిలించగల శక్తి ఉంటుందని అన్నారు. కథ రాయడం అంటే కేవలం పదాలను అమర్చడం కాదని, భావాలను జీవంగా మలచడమే కథారచనలో కీలకమని చెప్పారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలు, సందేహాలను ఆయన నివృత్తి చేశారు. అనంతరం తెలుగులో కథారచన అంశంపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ జి.కృష్ణవేణి, ఏవో నారాయణరావు, అధ్యాపకులు జె.వి.చలపతిరావు, వి.పవన్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

శిశువు మృతిపై

Date : 27/08/2025 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo : 06